మాతృభాషలోనే జ్ఞానం పెరుగుదల

- తెలుగు భాషా దినోత్సవంలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంగ్లీషు వస్తేనే జీవితమని గత ప్రభుత్వం చెప్పేదని, ఇంగ్లీషు వస్తే ఉద్యోగాలు వస్తాయనుకోవడం పొరపాటేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పిల్లల్లో సృజనాత్మకత, జ్ఞానం పెరగాలంటే మాతృ భాషతోనే సాధ్యమని అన్నారు. మాతృ భాషను విధ్వంసం కాకుండా ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గిడుగు రామ్మూర్తి పంతులు 161వ జయంతి నేపథ్యంలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. తెలుగు భాషను గౌరవించుకునేందుకు ప్రతి ఏడాది గిడుగు రామ్మూర్తి జయంత్యుత్సవాలు జరుపుకుంటున్నామని, భాష లేకపోతే మనజాతి మనుగడే ఉండదని అన్నారు. మన సంస్కృతికి, సంప్రదాయాలకు మూలం మన భాష అని పేర్కొన్నారు.

ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా అత్యధికులు తెలుగువారేనని అన్నారు. దేశంలో నాలుగో భాషగా వుంటే, అమెరికాలో 11వ భాషగా తెలుగు వుందని తెలిపారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాటం చేసి తెలుగు వారి కోసం రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అయితే తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశ నలుమూలలా చాటి చెప్పిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని అన్నారు. తెలుగు ప్రాచీన అధ్యయన కేంద్రాన్ని పోరాడి సాధించుకున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఇంగ్లీషే జీవితం అన్నట్టు వ్యవహరించి మాతృ భాషను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తెలుగు భాషను పరిరక్షించుకునేందుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. అలాగే ప్రపంచం గర్వపడేలా అమరావతిని తీర్చిదిద్దుతామన్నారు. జిఓ నెంబరు 77తో తెలుగు పండిట్లకు అన్యాయం జరుగుతోందని అధ్యయనం చేసి సరిచేస్తామని అన్నారు. గడిచిన ఐదేళ్లలో కళాకారులను పని చేయించుకుని డబ్బులు ఇవ్వని పరిస్థితి వుందన్నారు. తెలుగు కళాకారులను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కూచిపూడి నృత్యానికి దేశవ్యాప్తంగా ఆదరణ ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగు మాట్లాడటం, చదవటమే పాపమైనట్లు గత ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. మనకు వాడుక భాషను అందించిన ఘనత గిడుగు రామ్మూర్తిదేనని అన్నారు. పిఠాపురం రాజావారు సూర్యరాయేంద్ర వ్యాకరణానికి చెందిన ఏడు సంకలనాల పునరుద్ధరణకు ముఖ్యమంత్రి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగు భాష కోసం పనిచేసిన 17 మంది కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం సత్కరించింది.

గిడుగు రామ్మూర్తికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్

ఆర్థిక ప్రయోజనాలకు కోతలొద్దు

- నేడు నిరసనలకు ఎస్‌డబ్ల్యుఎఫ్ పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వంలో విలీనం పేరుతో ఆర్‌టిసి కార్మికుల ఆర్థిక ప్రయోజనాలకు కోత విధించి ఇబ్బందులకు గురిచేసిన యాజమాన్య నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ శుక్రవారం నిరసనలు చేపట్టాలని ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) పిలుపునిచ్చింది. జిఓ 114లో అలవెన్స్‌లకు అనుమతి లేదని ట్రెజరీ అధికారులు అన్ని డిపోల్లోని కార్మికులకు నైట్, డే అవుల్ అలవెన్స్‌లను రద్దు చేయడం అన్యాయమని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్‌కె జిలానీ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ సుందరయ్య, అయ్యప్పరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డ్రైవర్, కండక్టర్లకు హక్కుగా రావాల్సిన అలవెన్స్‌లను వేతన బిల్లు ద్వారా చెల్లించకుండా ఏకపక్షంగా రద్దు చేశారని అన్నారు. కార్మికులకు అమలవుతున్న ఆర్థిక ప్రయోజనాలను ఉపసంహరించుకోవాలని ఏ విలీన కమిటీ కూడా ప్రతిపాదించలేదని పేర్కొన్నారు. ఉద్యోగ, కార్మికులను శిక్షించడానికి ప్రభుత్వం తీసుకున్న చొరవ, వారి ఆర్థిక ప్రయోజనాల కొనసాగింపు కోసం కృషి చేయకపోవడం అభ్యంతరకరమన్నారు. అలవెన్స్‌లను తక్షణం పునరుద్ధరించి, ఎరియర్స్‌తో సహా సెప్టెంబరు లో చెల్లించాలని డిమాండ్ చేశారు.

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం **05.09.2024**న **10:00** గంటలకు **Finkurve Financial Services Limited** లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం **Augmont Gold For All, RSR Associates, D. No. : 5-37-52/A, 1st Floor, RCC Building, 4/7 Brodipet, Ward-39, Guntur - 522002.** వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

RSR Associate Arvog F : RSRA-12650.

For More Details, Contact : Raju, Mobile : 9701920907

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం **05.09.2024** న **10:00** గంటలకు **Finkurve Financial Services Limited** లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం **# Door No. 26-25-29, 1st Floor, Gnavoluvari Street, Gandhi Nagar, BRTS Junction, Vijayawda - 520003**. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

VIJAYWADA ARVOG BRANCH :

VIJA-01712, VIJA-47126, VIJA-47497, VIJA-64050, VIJA-26860, VIJA-70813, VIJA-75515.

More Details, Contact : Arja Vara Prasad, Mob.: 9246750550

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

ADITYA BIRLA CAPITAL రక్షిత పెట్టుబడి ఆర్థిక సలహా
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు:- ఇండియన్ రాయాన్ కంపౌండు, వేరవల్, గుజరాత్-362266.
బ్రాంచి ఆఫీసు: 3వ అంతస్తు, కానూరు బాపయ్య కన్‌స్ట్రక్షన్స్ & లీజింగ్ బిల్డింగ్ (కెబిసిఎల్), డోర్ నం.40-1-52సి, ఆచార్య రంగ నగర్, కెవిఫోసి, ఎంజి రోడ్, బెంజ్ సర్కిల్, విజయవాడ-520010.

ప్రైవేట్ ప్లేటీ ద్వారా అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (54 ఆఫ్ 2002) యొక్క రూల్ 9(1)కు నియమాలు మరియు రూల్ 8(5)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తి యొక్క ప్రైవేట్ ప్లేటీ ద్వారా అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది, ఏదైతే ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచేత భౌతిక స్వాధీనంచేసుకోబడినది. మరియు **(1) శ్రీ యక్కల బాల శేఖర్ బాబు, (2) శ్రీమతి యక్కల లక్ష్మి వెంకట వాసవి, (3) మెసర్స్ శ్రీ సాయి కిరాణ & ఫ్యాన్సీ స్టోర్స్, (4) మెసర్స్ హరిత సూపర్ మార్కెట్** నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు **28 ఆగస్టు 2024** నాటికి **రూ. 53,78,794.28 పై.లు (రూపాయలు యాభై మూడు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఏడు వందల తొంబై నాలుగు మరియు ఇరువై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు రియలైజేషన్ తేదీ వరకు దానిపై తదుపరి వడ్డీ & ఇతర వ్యయాలు తోసహా రికవరీచేయుట కొరకు **17 సెప్టెంబర్ 2024**న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అంగీకార టర్మ్ ప్రకారం ప్రైవేట్ ప్లేటీ లేదా ఒకటికి మించి బిడ్స్ విషయంలో ఇంటర్ సె బిడ్స్ ద్వారా "ఎక్కడ ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ విధంగా ఉన్నవి:

స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర	ధరావత్తు 25%
గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-రిజిస్ట్రీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, అమరావతి రోడ్, హిమాని నగర్, 2వ లైన్, రెడ్డిపాలెం ఏరియా వద్ద గంటూరు గ్రామం యొక్క డి.నం.262, పాత అసెస్మెంట్ నం.62-965, కొత్త అసెస్మెంట్ నం.145995, ప్రస్తుత అసెస్మెంట్ నం.1021145995లో గల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులు కలిగియున్న నివాస భవనముతోపాటు 300చ.గ.లు హద్దు విస్తీర్ణంనకుగాను 50చ.గ.లు లేదా 41.80చ.మీ.ల విస్తీర్ణపు ఆస్తి యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: తూర్పు: కుంచల శ్రీనివాస రావు ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: 15అ.ల వెడల్పు రోడ్, ఉత్తరం: మోపిదేవి శివదేవి ఆస్తి.	Rs. 15,50,000/-	Rs. 3,87,500/-

రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ విధంగా ఉన్నవి:
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& షరతుల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ అనగా., **https://mortgagefinance.adityabirlacapital.com/Pages/Individual/ Properties-for-Auction-under-SARFAESI-Act.aspx or https://sarfaesi.auctiontiger.net** లో సమకూర్చిన లింకును దయచేసి రిఫర్‌చేయండి.

ప్రదేశం: ఆం. ప్ర (గుంటూరు)
తేది: 29.08.2024
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ తరపున అధీకృత అధికారి.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.
నమోదిత కార్యాలయం: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖ కార్యాలయం: #76-8-10/1, ప్లాట్ నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక, భవానీపురం, విజయవాడ-520012.

అనుబంధం IV - స్వాధీనత నోటీసు
రూల్ 8(1) చూచుట (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారుడు అయిన మెసర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్షన్ 13(12) (3) క్రింద **18-06-2024** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. లోను ఎకౌంట్ నం.లు. **5003493-9579095-14028561** లో పిలువబడిన దరఖాస్తుదారుడు/సహ-దరఖాస్తుదారులు/హామీదారులు, **1. భాన్ అండ్ సన్స్ మటన్ షాపు,** దో.నం.56-11-10, హై స్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్. మరియు ఇప్పుడు కూడా : దో.నం.57-7-19, పాత మూల్యాంకనం నం.35772, కొత్త మూల్యాంకనం నం.109/5బి, కొత్త పి మరియు టి కాలనీ, కాకతీయ క్లీనిక్ రోడ్డు, విజయవాడ-520010. **2. యహ్యా భాన్ పఠాన్,** తండ్రి. **మజీద్ భాన్ పఠాన్,** దో.నం.57-7-19, కాకతీయ క్లీనిక్ రోడ్డు, కొత్త పోస్టల్ కాలనీ, పటమట, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్. **3. మల్లిక భాతూన్ పఠాన్,** భర్త. **పఠాన్ యహ్యా భాన్,** దో.నం.57-7-19, కాకతీయ క్లీనిక్ రోడ్డు, కొత్త పోస్టల్ కాలనీ, పటమట, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్. **4. పఠాన్ యహ్యా భాన్,** దో.నం.57-7-19, కొత్త పోస్టల్ కాలనీ, పటమట కాకతీయ క్లీనిక్ రోడ్డు, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్. **5. పఠాన్ మల్లిక భాతూన్,** దో.నం.57-7-19, కొత్త పోస్టల్ కాలనీ, పటమట కాకతీయ క్లీనిక్ రోడ్డు, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి **రూ॥56,74,607/- (యాభై ఆరు లక్షల డెబ్బై నాలుగు వేల ఆరు వందల ఏడు రూపాయలు మాత్రమే)** 12-06-2024 నాటికి పేర్కొన్న నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాలని కోరడమైనది.

దరఖాస్తుదారుడు/సహ-దరఖాస్తుదారులు/హామీదారుడు, మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, దరఖాస్తుదారుడు/సహ-దరఖాస్తుదారులు/హామీదారుడు మరియు సాధారణ ప్రజలను నోటీసు ఇవ్వడమేమనగా రూల్ 8 మరియు 9 తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతని అధికారాలను నిర్జయించి అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తిని **27 ఆగస్టు, 2024**వ తేదీన దిగువసంతకందారుడు **స్వాధీనపరుచుకున్నాడు.**

దరఖాస్తుదారుడు/సహ-దరఖాస్తుదారులు/హామీదారుడు మరియు ముఖ్యంగా సాధారణ ప్రజలను హెచ్చరించదమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్‌కు 12-06-2024 నాటికి **రూ.56,74,607/- (యాభై ఆరు లక్షల డెబ్బై నాలుగు వేల ఆరు వందల ఏడు రూపాయలు మాత్రమే)** మరియు దానిపిమ్మట వడ్డీ చెల్లించి జరుపవచ్చు.

దరఖాస్తుదారుడు/సహ-దరఖాస్తుదారులు/హామీదారుడు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యుర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించదమైనది.

సెక్యూరిటీలు-2 షెడ్యూల్

కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, పటమట యొక్క ఆర్.ఎస్.నం.109/5బి, మున్సిపల్ వార్డు నం.32/6, పాత మూల్యాంకనం నం.35772, కొత్త మూల్యాంకనం నం.274889, దో.నం.87-7-19 విస్తీర్ణం 172.25 చ.గ.లు. **ఉత్తరం :** పఠాన్ సలీమ్ భాన్ ఆస్తి, **దక్షిణం :** గోవిందరాజు వెంకటేశ్వరరావు ఆస్తి, **తూర్పు :** చలసాని రామబ్రహ్మం ఆస్తి, **పడమర :** 28 అ.లు. వెడల్పు రోడ్డు.

తేది: 27-08-2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**

ఆ సీట్లు ఎవరికి?

- టిడిపి నేతల్లో చిగురించిన ఆశలు
- ఆశావహుల్లో హరికృష్ణ కుమార్తె సుహాసిని?

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'రాజ్యసభ, శాసనమండలి పదవులు రెండేళ్ల తరువాతే. అప్పటి వరకు ఏదో ఒక నామినేటెడ్ పదవితో సర్దుకుపోదాం'. నిన్నటి వరకు టిడిపి సీనియర్ నేతల్లో వినిపించిన మాటలివి. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. కొంతమంది వైసిపి రాజ్యసభ, శాసనమండలి సభ్యులు తమ పదవులకు రాజీనామా చేస్తుండటంతో వాటిని పొందేందుకు టిడిపి నేతలు ప్రయత్నాలు మొదలుపెట్టారు. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు తమ రాజ్యసభ సభ్యత్వాలకు, పోతుల సునీత తన శాసనమండలి సభ్యత్వానికి రాజీనామాలు చేసిన విషయం తెలిసిందే. వీరితో పాటు వైసిపి రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, గొల్ల బాబూరావు, ఆర్ కృష్ణయ్యలతో ఆ పార్టీకి చెందిన కొంతమంది ఎమ్మెల్సీలు కూడా రాజీనామా చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వైసిపికి ఆ పదవులను తిరిగి గెలుచుకునే అవకాశం లేకపోవడంతో టిడిపిలోని పలువురు సీనియర్ నేతలు వాటిపై ఆశలు పెట్టుకుంటున్నారు. రాజ్యసభ ఆశిస్తున్న వారిలో మాజీ ఎంపిలు కంభంపాటి రామ్మోహన్ రావు, గల్లా జయదేవ్, కనకమేడల రవీంద్ర, పనబాక లక్ష్మి, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లతో పాటు పార్టీ సీనియర్ నేతలు టిడి జనార్ధన్, వర్ల రామయ్య, పయ్యావుల ఆదికేశవుల నాయుడు పేర్లు వినపడుతున్నాయి. నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసిని కూడా ఈ రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సుహాసిని ప్రస్తుతం తెలంగాణలో పార్టీ బాధ్యతలు చూస్తున్నారు. ఈమెకు పదవి ఇవ్వడం వల్ల హరికృష్ణ కుటుంబానికి న్యాయం చేసినట్లవుతుందని అధిష్టానం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. గుంటూరు ఎంపిగా రెండుసార్లు బాధ్యతలు నిర్వహించిన ఆయన గత ఎన్నికల్లో పోటీ చేయడానికి నిరాకరించిన విషయం తెలిసిందే. ఇప్పుడు రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడంతో రాజ్యసభకు పోటీ చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. తాను రాజ్యసభకు వెళితే కేంద్రమంత్రి వర్గవిస్తరణలోనూ అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నట్లు చెబుతున్నారు. కంభపాటి ఏలూరు, రాజమండ్రి లోక్‌సభ స్థానాల నుంచి పోటీ చేయాలని ఆశించారు. అయితే పొత్తు, ఇతర కారణాల రీత్యా ఆయనకు అవకాశం రాలేదు. ప్రస్తుతం రాజ్యసభ, రాష్ట్రప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి పదవులు ఆశిస్తున్నారు. ఆలపాటి, పనబాకలకు కూటమి పొత్తులో భాగంగా సీట్లు కేటాయించలేదు. వర్ల రామయ్యకు చేతిదాక వచ్చిన రాజ్యసభ సీటును గతంలో కనకమేడలకు కేటాయించడంతో దక్కలేదు. దీంతో ఈసారైనా వర్లకు వస్తుందనే చర్చ పార్టీలో జరుగుతోంది.

సుహాసిని

గల్లా జయదేవ్

కంభంపాటి రామ్మోహన్

పోతులకు నో ఎంట్రీ

శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేసిన పోతుల సునీతకు టిడిపి లో వెళ్లేందుకు దోర్లు మూతపడ్డాయని అంటున్నారు. గతంలో ఆమె టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలి పదవితో పాటు, ఎమ్మెల్సీగా కూడా పని చేశారు. పార్టీ నేతలతో గురువారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు ఆమె చేరికపై అభిప్రాయాన్ని కోరినట్లు తెలిసింది. అయితే, ఆమె చేరికను దాదాపు టిడిపి నేతలందరు వ్యతిరేకించారు. వైసిపిలో చేరిన తరువాత లోకేష్, నారా భువనేశ్వరి, బ్రాహ్మణులపై తీవ్రపదజాలంతో ఇష్టానుసారంగా నోరు పారేసు కుందని, శాసనమండలిలో లోకేష్‌ను కూడా దూషించిందని, దీంతో ఆమెను పార్టీలో చేర్చుకుంటే కార్యకర్తలు, నేతల మనోభావాలు దెబ్బతింటాయని వారంతా చెప్పినట్లు సమాచారం.

నటి వ్యవహారంలో ఐపిఎస్‌ల పాత్రపై
విచారణకు పోలీసు కమిషనర్ ఆదేశం

- విచారణాధికారిగా ఎసిపి స్రవంతి నియామకం

ప్రజాశక్తి - విజయవాడ, అమరావతి బ్యూరో

ముంబయి నటి కాదాంబరి జిత్వాని వ్యవహారంలో ఐపిఎస్‌ల పాత్ర ఉందన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖర బాబు చర్యలకు ఉపక్రమించారు. ఈ వ్యవహారంపై విచారణకు విజయవాడ క్రైమ్ ఎసిపి స్రవంతి రాయ్‌ను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్ ఎసిపి స్రవంతిని సిపి రాజశేఖరబాబు ఆదేశించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, పారిశ్రామికవేత్త కుమారుడికి నటి జిత్వాని ఓ పార్టీలో పరిచయమై ఆయనను ట్రాప్ చేసి రూ. ఐదు లక్షలు వసూలు చేసినట్లు అప్పట్లో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అప్పట్లో వచ్చిన ఆరోపణల ప్రకారం.. జడ్‌పి మాజీ చైర్మన్, పారిశ్రామికవేత్త కుమారుడు, ఆ నటి పెళ్లి చేసుకోవాలనుకున్నారు. అతని కుటుంబానికి ఇష్టం లేక పెళ్లిని ఆపేందుకు వైసిపి ప్రభుత్వంలోని కీలక వ్యక్తిని సంప్రదించి రూ.ఐదు కోట్లకు డీల్ మాట్లాడుకొని విజయవాడ పోలీసు ఉన్నతాధికారికి ఈ వ్యవహారాన్ని పరిష్కరించే బాధ్యత అప్పగించారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2వ తేదీన విజయవాడ పోలీసులు ముంబయి వెళ్లి నటి జిత్వాని కుటుంబాన్ని విజయవాడ తీసుకొచ్చి ఓ అతిథి గృహంలో ఉంచి పారిశ్రామికవేత్త కుమారుడితో పెళ్లి విరమించుకోవాలంటూ చిత్రహింసలు పెట్టారు. ఒప్పుకోకపోవడంతో రూ. ఐదు లక్షల ఛీటింగ్ కేసు పెట్టి జైలుకు పంపారు. ఆ తర్వాత రాజీకి వచ్చి పెళ్లి విషయంలో వెనక్కి తగ్గడంతో బెయిల్ కూడా పోలీసులే ఇప్పించి పంపేశారు. ఇందులో పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఇద్దరు ఐపిఎస్‌ల పాత్ర ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై విచారణకు ఎసిపి స్రవంతిని నియమిస్తూ సిపి రాజశేఖర బాబు ఉత్తర్వులు జారీ చేశారు.

క్రికెట్‌కు వెస్టిండీస్ క్రికెటర్ గాబ్రియేల్ గుడ్‌బై

గయానా: వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్ షనాన్ గాబ్రియేల్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అన్ని ఫార్మాట్ల క్రికెట్‌నుంచి వైదొలు గుతున్నట్టు వెల్లడించాడు. దీంతో 12ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు 36ఏళ్ల గాబ్రియేల్ గురువారం ఓ ప్రకటనలో తెలిపాడు. దేశం తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకే అంకితమయ్యాను. అంతర్జాతీయ వేదికల మీద క్రికెట్ ఆడడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. అయితే.. అన్ని మంచి విషయాలు కూడా ఏదో రోజు ముగుస్తాయి కదా?' అని గాబ్రియెల్ తన పోస్ట్‌లో వెల్లడించాడు. వెస్టిండీస్ తరఫున ఈ పేసర్ ఇప్పటివరకూ 86 మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో 59 టెస్టులు ఉండడం విశేషం. కుడి చేతివాటం పేసర్ అయిన గాబ్రియెల్ 2012లో లార్డ్స్‌లో ఇంగ్లండ్ మీద టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. ఆ సిరీస్‌తో మొదలైన అతడి ప్రభంజనం పదేండ్ల పాటు కొనసాగింది. తనకు ఎంతో అచ్చొచ్చిన సుదీర్ఘ ఫార్మాట్‌లో ఈ స్పీడ్‌స్టర్ 32.21 సగటుతో 166 వికెట్లు పడగొట్టాడు. అందులో ఆరుసార్లు అతడు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. టెస్టుల్లో విజయవంతమైన గాబ్రియెల్ శ్రీలంకపై అత్యుత్తమ గణాంకాలు (13/121)నమోదు చేశాడు.

భాషా ప్రాచీనతను కాపాడుకోవాలి

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల (కడప జిల్లా)

భాషా ప్రాచీనతను పరిరక్షించుకోవటంతో పాటు భాష మనుగడను కాపాడుకోవటం అత్యంత ఆవశ్యకమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం కలమల్లలో తొలితెలుగు శిలాశాసనం వెలుగు చూసిన చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గిడుగు స్ఫూర్తితో తెలుగు భాష, సంస్కృతులను యువతరం కాపాడుకోవాలన్నారు. తెలుగు భాష ఎంత ప్రాచీనమైనదో, మన సంస్కృతి కూడా అంతే ప్రాచీనమైందని వివరించారు. తెలుగు లాంటి మహోన్నత భాష ప్రాచీనతకు శిలాశాసనాలు సాక్ష్యంగా నిలుస్తాయన్నారు. శాసనాల ప్రాచీనత మీద వ్యక్తమౌతున్న సందేహాల విషయంలో మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. శాసనాల పరిరక్షణ విషయంలో తమిళనాడును ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. తెలుగు భాష పరిరక్షణ, శాసనాలను సంరక్షణ కోస